
నవరసాల్లో
శృంగారానిది
మొదటి స్థానం!
ఈ చరాచర
సృష్టి అంతా
శృంగార
రసాధిదేవత
వరప్రసాదం.
మన దైనందిన
జీవితంతో
విడదీయ లేని
బంధంగల
శృంగార రసాన్ని
ఆ గౌరవంతోనే
చూడాలిగానీ
మలినం
ఆపాదించ
కూడదు.
అలసి సొలసి
ఇల్లు చేరిన
పతితలకో
పన్నీటి జల్లు!

శృంగార కథ

# రాజులేనప్పుడూ!

## మంతెన సూర్యనారాయణరాజు



పగలంతా ఆఫీసు పనితో అలసిపోయాడేమో సారంగపాణి వళ్లు మరచి తన గదిలో తలుపులు తెరచి నిద్రపోతున్నాడు. అప్పుడు ఆ యింటికి కామన్‌గా వున్న మెష్ తలుపులు మూసి తాళం కప్ప వేసి లోనికొస్తూ కుడి పక్కకు చూసింది రత్నమాల.

సారంగపాణి వంటిమీద లుంగీ మాత్రం ఉంది. మోకాళ్ళదాకా తెల్లని దబ్బపండులాంటి పిక్కలు లైటు వెలుగుకి నిగనిగలాడుతూ కనిపిస్తున్నాయి. అత్తగారు అలివేలు మరో పక్కింటావిడా కలిసి ఫస్ట్ షో సినిమాకి వెళ్లారు.

రత్న భర్త సోమరాజు పట్నంలో అద్దె గది తీసుకుని అక్కడే తన వ్యాపారం చూసుకుంటుంటాడు.

అతనిది వడ్డీ వ్యాపారం. డబ్బే లోకం. ఏ శని, ఆది వారాల్లోనో తప్ప వట్టి రోజుల్లో స్వంత ఊరు రాడు. ఎన్నో రోజులు భర్తకోసం రత్న చాతకపక్షిలా ఎదురుచూస్తూ గడపడమే తప్ప శారీరక సుఖం తక్కువే! ఒక్కోసారి వస్తున్నానని కబురంపి వచ్చేవాడు కాదు. దానితో ఆమె ఉసూరుమంటూ అఘోరించాల్సి వచ్చేది.

నాలుగేళ్ల కుమార్తెను రత్న- మావగారి పక్కలో మధ్యహాలులో పరుండబెట్టింది. ఫ్యాను హోరుగా తిరుగుతుంటే వాళ్లిద్దరూ హాయిగా నిద్రపోతున్నారు. మావగారు శేషావతారానికి పుట్టెడు చెవుడు. రత్న పెరటిగదిలో అంతక్రితం దాకా సంధ్యవేళ మావగారు తెచ్చిన మల్లెపువ్వుల్ని దండలుగా గుచ్చింది. ఒకటి అత్తగారి మంచం మీద పెట్టింది. మరోటి తనకొప్పులో తురుముకుంది. అద్దం ముందు నిలబడి తన అందం చూసుకుంది.

ఆమె అంతరాత్మ ప్రత్యక్షమై నవ్వుతూ ''ఎవరికోసం ఈ సింగారం. నీ మొగుడో పాషాణం. ఓ అచ్చటా, ఓ ముచ్చటా'' అంటూ గేలి చేసినట్లైంది.

వయస్సా పట్టుమని పాతికైనా లేవు. పెళ్ళినాటికి పద్దెనిమిది. కోరికలు ఉవ్వెత్తున లేస్తున్నాయి. తలుపులు దగ్గరగా జేరవేసింది. నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ సారంగపాణి గదివైపు బయల్దేరింది. మధ్యలో ఆగి వరండాలో లైటు తీసివేసింది.

సారంగపాణి గది దగ్గర కెళ్లేటప్పటికి బెడ్‌లైటు వెలుగుతోంది. శ్వాస పీలుస్తున్నప్పుడు, విడిచిపెడుతున్నప్పుడూ అతని విశాలమైన వక్షస్థలం పైకీ కిందకీ కదులుతూండగా సమీపించి వంటిమీద చెయ్యి వేసింది.

ఆడగాలి తగిలినట్లైందో ఏమో ఆ స్పర్శకు సారంగపాణికి మెలకువ వచ్చింది. కళ్లు నులుముకుంటూ లేచి కూర్చున్నాడు. కంగారైపోతూ లుంగీ సర్దుకున్నాడు.

''ఏమిటిలా వచ్చారు?'' అంటూ తప్పుచేసిన వాడిలా లేచి నిలబడాలనే ప్రయత్నం చేసాడు.


ఆమె జాణలా నోటికడ్డంగా వేలు పెట్టి క్లాసులో విద్యార్థిని బెదిరించిన టీచరమ్మలా సైలెన్స్ అన్నట్లు సైగ చేసింది. అప్పుడే గోడగడియారం



ఎనిమిదిన్నరైనట్లు గంట కొట్టింది. సారంగపాణి గుండె వేగంగా కొట్టుకో సాగింది.

రత్నమాల అతనికి ఎదురుగా కూర్చుంది. తన రెండు చేతులూ అతః భుజాల మీద వేసి దగ్గరకు బలంగా లాక్కోవాలన్నట్లు చాపింది.

సారంగపాణికి ఆశ్చర్యం భయం ముప్పిరిగొనగా ''ఏవండీ! ఏవిటిది? ఇలా మిమ్మల్ని నన్ను ఇక్కడ ఈ పరిస్థితిలో ఎవరన్నా చూస్తే ఏమనుకుంటారు. ప్లీజ్ నన్ను నన్ను'' ఆమె అతనికి బాగా దగ్గరైపోయింది.




ఇంకా దగ్గరైపోతూంది.

అతను దూరంగా జరుగుతున్నాడు. ఇద్దరూ దగ్గరైపోయారు.

సారంగపాణి ఆమెను దూరంగా నెట్టాడు.

దెబ్బతిన్న ఆడతాచులా రత్నమాల అహం దెబ్బతిన్నట్టై రెచ్చిపోతూ కోరికల కాసారంలో ఈదులాడాలనే కాముకిలా తయారయింది.

ధైర్యంగా ''నువ్విప్పుడు నేం చెప్పినట్టు వినకపోతే నన్ను బలవంతం చెయ్యబోయావని అరుస్తా'' అంటూ చేతి గాజులు విరిచి నేలమీద పడేసింది. కొప్పులో పూలు నలిపి నేలకేసి కొట్టింది.

సారంగపాణికి టెన్షన్ ఎక్కువై పోయింది. ముచ్చెమటలు పోస్తున్నాయి వళ్లంతా!

ఆమె జుట్టు చెరిపేసుకునే ప్రయత్నం చేస్తుండగా దగ్గరకెళ్లి ''మీకు పుణ్యం వుంటుంది. నన్ను అల్లరి పెట్టకండి'' అంటూ దణ్ణం పెట్టాడు.

రత్న ముఖం పక్కకు తిప్పుకుంది. ప్రాధేయపూర్వకంగా రెండు చేతులూ పట్టుకుని ''రత్నగారూ! రత్నగారూ! నేనలాంటివాణ్ణి కాను. దయచేసి ఈసారికి నన్ను వదిలేయండి'' అంటూ ఏదో చెప్పబోతూ బ్రతిమాలసాగాడు.

ఆమె కోపంతో కైపెక్కిన కన్నులతో మీదమీదికి వెళ్లి ''నువ్వు మగాడివి కాదా!'' అంటూ రెచ్చగొట్టింది.

ఎంతమాటంది నన్ను. మగాడివి కాదా అంటూ ఒక ఆడది తూలనాడడమా అని అహం దెబ్బతిన్నట్టే బలంగా ఆమెను కౌగిట్లో బందీగా చేశాడు.

రత్నమాల కళ్లల్లో కోరికలు మోసులెత్తుతున్నాయని అర్థం చేసుకున్నాడు.

ఎత్తయిన అతని వక్షస్థలం మీద ఆమె పిచ్చి పట్టినదానిలా పిడి గుద్దులు గుద్దింది. మంచం మీద ఇద్దరూ వాలిపోయారు.

సారంగపాణి తన యౌవన చాపల్యానికి అడ్డుకట్ట వెయ్యలేకపోతున్నాడు. పెళ్లికాని బ్రహ్మచారిలా స్త్రీ సుఖం ఎరుగని జీవితం ఇప్పటిదాకా అతనిది. ఆమెది పెళ్లై భర్త దూరంగా వుండి కోరికలు చంపుకు బతుకుతున్న ఆడతనం. కొన్ని మధుర క్షణాలు ముందుకు దొర్లాయి.

★ ★ ★

తెలతెలవారుతుండగానే రత్నమాల వాకిలి ఊడ్చింది. గదులన్నీ శుభ్రంగా తుడుచుకొచ్చింది. తడి గుడ్డతో గదులన్నీ వత్తింది. వంటపాత్రలన్నీ తోమి చక్కగా స్నానం చేసింది. తులసికి పూజచేసి తిరిగొచ్చి దేవుడి మందిరంలో నూనె దీపం పెట్టింది. పాలవాడు రాగానే కాఫీ పెట్టి మావగారికి బెడ్ కాఫీ అందించింది.

అత్తగారు కోడలు లేచిందని గ్రహించి ''రత్నా అప్పుడే లేచిపోయావా! కాసేపు పడుకోలేకపోయావు. రాత్రి నేను సినిమాకి వెళ్లొచ్చేదాకా ఏవో పనులు చేస్తూనే వున్నావుకదా'' అంది.

''అదేవిటత్తయ్యా ఇంటి పనికి పెద్ద కష్టమేమిటి? తొందరగా ముఖం కడుక్కుని రండి. కాఫీ తాగొచ్చు. పిండి కలిపాను. దోశలు ఇవాళ టిఫిన్'' అంది.

అలివేలుకి దోశలంటే చచ్చేంత ప్రాణం. మనసులోనే కోడలిని మెచ్చేసుకుంటూ దోశలు మెక్కడానికి ముఖం తొందరగా తొలిపేసుకుని చక్కా వచ్చేసింది.

శేషావతారం ముఖం కడుక్కోవడానికి బాత్రూంకి వెళ్లాడు. పాప లేచి ఏడుస్తోంది. అత్తగారు పాపాయి చేత ముఖం కడిగించింది. కాఫీ, టిఫిన్లు పూర్తయ్యాయి.

రత్న అత్తగారి దగ్గరకెళ్లి నెమ్మదిగా చెవిలో ''మీకు అభ్యంతరం లేకపోతే అత్తయ్యా! ఆ సారంగపాణిగారికి కూడా మన దోశలు రుచి చూపిస్తే'' అంటూ ఆగిపోయింది.

కోడలిపిల్ల భారీ తనాన్ని అలివేలు తెగ మెచ్చేసుకుంటూ, మెటికలు విరిచేస్తూ ''అదేమిటే రత్నా! ఈమాత్రం భాగ్యానికి నాతో చెప్పాలా? నాపర్మిషన్ కావాలా! మహారాజులా వెళ్లి ఇచ్చిరా. ఆ అబ్బాయి మాత్రం మనకు పరాయివాడా! మా సవతి తల్లికి పెంపుడు కొడుకే కదా! నీకు మరిదో, బావో వరస.. ఆ'' అంది.

అతని దగ్గరకు వెళ్లడానికి అత్తగారు లైన్ క్లియరెన్స్ ఇచ్చేసింది. చెంగు వళ్లంతా కప్పుకుని టిఫిన్ ప్లేటుతో అతని గది దగ్గరకు వెళ్లింది. తలుపుమీద 'టిక్.. టిక్..' మంటూ శబ్దం చేసింది.

డైలీ న్యూస్ పేపరు చదువుకుంటున్నవాడల్లా లేచివచ్చి తలుపు తీశాడు సారంగపాణి.

ఎదురుగా రత్నమాల దర్శనమిచ్చింది.

''ఏవిటండీ ఇవన్నీ!'' అంటూ ఆమె చేతివైపు చూస్తూ అడిగాడు.

ఆమె కాలి బొటనవేలు నేలరాస్తూ నోట్లోపెట్టి నములుతున్న చీరకొంగు తీసి చిరునవ్వు నవ్వుతూ ''కనిపించడం లేదూ! దోశలు. పాపం చాలా కష్టపడి పోతున్నారు. హోటల్ తిండి తినలేక. అందుకనే అది చూడలేక మీకు మా దోశలు రుచి చూపించాలని తీసుకువచ్చా!'' అంటూ కళ్లు చక్రాల్లా తిప్పుతూ అంది రత్న.

అతను తింటున్నంతసేపూ అక్కడే వుండిపోయింది. అది అతనికి కొద్దిగా ఇబ్బందిగా అనిపించినా, రుచిగా వున్నట్టు అనిపించి చెట్నీకూడా మిగల్చకుండా వేళ్ళనూ నాకేసాడు.

రత్నమాల సారంగపాణిని చూసి నవ్వేస్తూ ''తొందరగా పెళ్లి

A జోక్స్

## అరువు

''ప్రక్కింటి వనజకు బాగా పొగరే''

''ఏమంటున్నది?''

''మా కోడలు ఊరెళ్లింది. మూడు రోజులు మీ కోడలిని పంపండి! అబ్బాయి గోల చేస్తున్నాడని అడుగుతున్నది''

-కె. శ్రీనివాస్ (చెన్నూర్)

★★


## ఆలస్యం

''ఏరా గోపీ! బాత్రూమ్‌కని గంట క్రితం వెళ్లి ఇప్పుడా రావడం?'' అన్నాడు రాజా.

''తొందరగానే వద్దామని వెళ్లానా! ఆ బాత్రూమ్‌లో నుండి టైపిస్ట్ రాధ, మేనేజర్ పీముగు గంట తర్వాతగానీ బయటకు రాలేదు మరి!'' అసలు సంగతి చెప్పాడు గోపి.

-శ్రీనివాస్ వల్లాల (విఠలాపురం)

★




చేసుకోరాదూ! సత్రం భోజనం, మఠం నిద్రా బాధ తప్పుతుంది'' అంది.

సారంగపాణి ఖాళీ ప్లేటు ఆమెకిస్తూ తదేకంగా ఆమెనే గుచ్చి చూస్తూ కొంటెగా, కోరమీసం మెలేస్తూ ''మీరిలా కావలసినవన్నీ అడక్కుండానే ఒక్కొక్కటీ సమకూర్చి పెడుతూంటే నాకెందుకో ఇంతట్లో పెళ్ళెందుకు అనిపిస్తోందంటే నమ్మండి'' అన్నాడు.

తన రెండో చేత్తో రత్న బుగ్గలు నొక్కుకుంటూ ''ఓ యబ్బో! నేననుకున్నంత అమాయకులేం కాదు మీరు. హన్నా! ఘటికులే! చనువిస్తే చంకెక్కేస్తారు'' నర్మగర్భంగా మాట్లాడి గిరుక్కున అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది.

ఆరోజు ఆదివారం. రత్న భర్త సోమరాజు పట్టణం నుండి వచ్చినట్టున్నాడు. సారంగపాణికి అతని మాటలు వినిపిస్తున్నాయి. ఆ ఇంటి యజమాని కొడుకన్న పేరేగాని, ఇంటికి కూడా చుట్టం చూపుగా వచ్చి పోతుంటాడు.

అలివేలు వీధి అరుగుమీద ప్రక్కింటావిడితో బాతాఖానీ మొదలెట్టింది. ప్రసక్తాను ప్రసక్తంగా ఆమెతో ''మా కోడలంటే తీరదమ్మా బుచ్చమ్మా! నిజంగా కూతురేననుకో! నన్ను కాలు నేలమీద మోపనివ్వదు. పాచిపని, ఇంటి పని, వంట పని ఒకటేమిటి అన్నీ పన్లూ తనే చేస్తుంది. ఎక్కడో సత్తెకాలపు పిల్ల. దానికి మా యింట్లో అందరూ సమానమేననుకో! అద్దెకుంటున్న మా చుట్టాలబ్బాయి సారంగపాణితో కూడా ఎంతో చక్కగా కలివిడిగా ఉంటుంది'' అంది. ఆమె మాటలన్నీ సారంగపాణి చెవుల్లో పడుతున్నాయి. అతను తనలో తాను నువ్వుకున్నాడు.

**ఎంతమాటంది నన్ను. మగాడివి కాదా అంటూ ఒక ఆడది తూల నాడడమా అని అహం దెబ్బతిన్నట్టే బలంగా ఆమెను కౌగిట్లో బందీగా చేశాడు. రత్నమాల కళ్లల్లో కోరికలు మోసులెత్తు తున్నాయని అర్థం చేసుకున్నాడు. ఎత్తయిన అతని వక్షస్థలం మీద ఆమె పిచ్చి పట్టినదానిలా పిడి గుద్దులు గుద్దింది. మంచం మీద ఇద్దరూ వాలిపోయారు.**

సోమరాజు ఆ రోజు, తల్లిదండ్రులు, కూతురితో గడిపి మరునాడు ఉదయాన్నే పట్నం బయల్దేరి వెళ్ళిపోయాడు. కనీసం క్రితం రాత్రైనా ఆ భార్యాభర్తలు కనీసం కలిసి మాట్లాడుకోలేదు. భోజనం చెయ్యలేదు.

సారంగపాణికి సోమరాజు మీద ఎందుకో ఎటువంటి అనుమానం కలుగలేదు. వ్యాపారమే అతని ప్రపంచం అనుకున్నాడు.

సోమవారం అలివేలుకి కడుపులో నొప్పి అని తెలిసి శేషావతారం భార్యను ఆస్పత్రికి తీసుకెళ్లాడు..డాక్టర్ అల్సరేమోనని అనుమానంగా ఉందని చెప్పి ఆస్పత్రిలో నాలుగు రోజులు ఇన్‌పేషెంట్‌గా ఉండాలన్నాడు.

అవతారం కాలక్షేపం కోసం ఆ నాలుగు రోజులూ మనవరాల్ని తన దగ్గరే ఆస్పత్రిలో ఉంచేసుకున్నాడు.

అత్తమామలు ఆస్పత్రిలో వున్న నాలుగు రోజులు వారికి టిఫిన్లూ, కాఫీలు, భోజనాలూ రత్న పంపిస్తూ ఉండేది.

సారంగపాణి అలవాటుపడ్డ ప్రాణిలా ఆఫీసుకి అనారోగ్యం పేరుతో సెలవుపెట్టి ఆ నాలుగు రోజులు రత్నతో ముచ్చట తీర్చుకున్నాడు. నిజానికిటువంటి పరిస్థితుల్లో అనుమానం మాత్రం ఎవరికొస్తుంది.

ఆపరేషన్ అవసరం లేకుండానే వ్యాధి అది కాదని తెలిసింది. జీర్ణశక్తి లోపమేనని మందులు రాసిచ్చి డాక్టర్ ఆమెను డిశ్చార్జ్ చేసాడు.

అలివేలు ఇంటికి తిరిగి రాగానే రత్నమాల ఎంతో బాధపడుతున్నట్లు అత్తగార్ని చూసి ఒక్కసారి బావురుమంది. సోమరాజు కూడా తల్లి ఆరోగ్యం గురించి తెలిసి వారం మధ్యలో వచ్చి పలకరించి వెళ్ళిపోయాడు. వచ్చే ఆదివారం రానని మాత్రం గట్టిగా చెప్పాడు. రత్న కూడా భర్తని మీరు తప్పకుండా ఆదివారం రండనీ అడగలేదు.

ఉన్నట్టుండి ఒక రోజున రత్న వాంతి చేసుకుంది. అత్తగారైన అలివేలు ''ఏమయ్యిందే తల్లీ!'' అంటూ కంగారుపడిపోయింది.

లేడీ డాక్టర్ దగ్గరికి తీసికెళ్లి చూపిస్తే ఆమె పరీక్ష చేసి తేలిగ్గా నవ్వేస్తూ మీ కోడలు గర్భవతి అని చెప్పింది. ఆ విషయం తెలిసిన సారంగపాణి ఆ ఇంట్లో గదిని ఖాళీ చేసి ట్రాన్స్‌ఫర్ మీద మరో ఊరు వెళ్లిపోయాడు. రత్నమాల భర్త ఆమెను అనుమానించి రాసిన ఉత్తరం మాత్రం ఇపుడు ఆమె చేతిలో రెపరెపలాడుతోంది!

★

